

సూర్య చంద్రులు
1978
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
5వ చిత్రం
నిర్మాత కె. రాఘవ
కథ. దర్శకత్వం: గుహనాథన్
సంగీతం రమేష్‌నాయుడు

తారాగణం :

నవరస నటనాసార్వభౌమ సత్యనారాయణ, చంద్రమోహన్

విజయనిర్మల, లత, ప్రవీణ, వై. వి. రాజు

అతిథి నటులు :

రాజబాబు, రావు గోపాలరావు మరియు వెంకట్రావు, ప్రభాకర్

నారాయణరావు, టి. మోహన్, [illegible]యారెడ్డి

కుమారి రాధా ప్రసాదరావు

సాంకేతిక నిపుణులు

మాటలు : జంధ్యాల, పాటలు : డా. సి. నారాయణరెడ్డి, నేపథ్యగానం : ఎస్. పి. బాలసుబ్రమణ్యం, ఎస్. పి. శైలజ, విజయలక్ష్మి శర్మ, చిత్తరంజన్, కళ : కె. యల్. ధర్, నృత్యాలు : తరుణ్ కుమార్ సుశీల, సంగీతం : రమేష్ నాయుడు, సహకార సంగీత దర్శకుడు : వై. యస్. శర్మ, సహాయకుడు : సత్యనారాయణ. మేకప్ : సాంబయ్య, సహాయకుడు వెంకటేశ్వర్రావు. దుస్తులు : ఎ రాజు, పబ్లిసిటీ డిజైన్స్ : రామారావు ఆర్ట్స్, ప్రెస్ రిలేషన్స్ : జనతా కోటేశ్వరరావు, శ్రీకృష్ణ (మెరుపు) స్టిల్స్ : ఆర్. రంగారావు (ఆకృతి స్టిల్స్), ప్రెస్ పబ్లిసిటీ : లక్ష్మి ఎడ్వర్ టైజర్స్, సహాయ దర్శకులు : జె. రాము, వి. వీరభాస్కర్, ప్రొడక్షన్ : కె. ఉమాకాంత్, రవి ప్రకాష్, ఆఫీసు నిర్వహణ : కె. శేషగిరిరావు, ఎమ్. గురురాజు, స్టూడియో : సారథీ స్టూడియోస్ (ప్రై) లిమిటెడ్ హైదరాబాదు, ప్రొసెసింగ్ : వై. రాజన్, రికార్డింగ్ : స్వామినాథన్ (విజయాగార్డెన్స్), విశ్వనాథ్ (ఎవియంపి) రీరికార్డింగ్ : స్వామినాథన్ (విజయాగార్డెన్స్), ఔట్‌డోర్ : ప్రతాప్ ఔట్‌డోర్ యూనిట్, సహకార దర్శకుడు : ఎస్. వసంతకుమార్, కూర్పు : బాలు, సహాయకుడు : కృష్ణ, ఛాయ : ఎ. సోమసుందరం Leyse S. I. C A. సహాయకులు ; ఎ. నాగరాజు S. I. C. A ఎస్. సాంబశివరావు.

సూర్య - చంద్రులు

కథ. కాదు, జీవితం

సూర్యుడు వెలుగును పంచుతాడు - చంద్రుడు దాన్నందుకొని వెలుగుతాడు
ఇద్దరూ మనసు దోచుకోరు - యెప్పుడూ వయసు చూసుకోరు

చంద్రుడంటే ఇష్టముండని కన్నెపిల్ల
మొగుడంటే వద్దనే ఆడపిల్ల ఉండరు
గుండె తెరుచుకున్న పువ్వుకు - గండు తుమ్మెద రావాలి
అందలేని ఆడపిల్లకు, ఓ - నిండు మనసు నీడ వుండాలి

పాత బంగారంలాంటి ఓ సీతకు - ఊతగా నిలిచాడు ఓ రాముడు
సింగారాలు లేని ఆ సీతకు - రంగు హంగులున్న, బంగారు దేవుడు

సూర్యుణ్ని చూసి పువ్వులు వికసిస్తాయ్
వేటికవే తమనే ప్రేమిస్తున్నాడనుకుంటాయ్
అనుకోవటం ఆశపడటం తప్పుకాదు
మనసు విప్పలేక నోరు చెప్పలేక
కల్యాణిలా అన్యాయమైపోవటం తప్పు

సూర్యుడితో ముడివడుంది పద్మం జీవితం
ప్రకాశానికి అంకితమైంది ప్రియామృతం
అతడు మండిపడినా మొండికేసింది - గొంతు కోసినా పంతం పట్టింది
వింతగా అతని సొంతం అయింది

వెలుగులా నవ్వుతూ వుండే సూర్యుడు - అలిగి వెళ్ళిపోతానంటాడు
మగనితో చెప్పుకోలేని సీత - దిగులుతో కుమిలిపోతూ వుంటుంది
పొగలు సెగలు గక్కుతూ చంద్రుడు
పగలూ, రేయీ ఆలోచనలో పడతాడు

దారుణమైన నిజం చెప్పుకోలేక పోతాడు సూర్యుడు
కారణం తెలిసాక కుప్పకూలిపోతాడు చంద్రుడు

సూర్యుడు కనుమరుగౌతుంటే - పద్మం
కళ్లు మూసుకుంటుంది - ఒళ్లు ముడుచుకుంటుంది
కుళ్ళి కుళ్ళి ఏడుస్తుంటుంది
మళ్ళీ అతడు తల విమిరేసరికి
ఒళ్లు విరుచుకుంటుంది - అతని
కాళ్ళ దగ్గర మనసు పరుచుకుంటుంది
అది భార్యాభర్తల సంబంధం - పకృతిసిద్ధ అనుబంధం

సూర్యుడ్ని రమ్మంటుంది మరణం
పూర్తిగా పట్టేస్తుంది గ్రహణం

ఐదో ప్రాణి వచ్చిందని పొంగిపోవాలా !
నాలుగో ప్రాణి పోతుందని కృంగిపోవాలా !
నలిగిపోయే నాలుగు హృదయాల నడుమ
మిగిలిపోయింది యీ జీవన మరణ ప్రశ్న

మనిషిగా బ్రతకటానికి యెన్ని వున్నా - మనసు లేకపోతే బ్రతుకు సున్నా
మనసున్నా ఒకటిగా యెంచేది కావాలి - మరొకరికి పంచేదై వుండాలి
మంచివాళ్ళకు పంచుతూ పంచుతూ పోవాలి
మనసును పెంచుతూ పెంచుతూ రావాలి
పెంచుతూ ప్రేమను పంచుతూ
పంచుతూ మంచినే యెంచుతూ
అంచెలంచెలుగా సాగిపోవాలి
కొంచెమైనా బ్రతుక్కి అర్థం వుండాలి
మించి అది సార్థకం కావాలి

.... పాటలు ....

పాట 1 — రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు ; ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, చిత్తరంజన్

రాము : ఒకే మనసూ – రెండు రూపాలుగా

ప్రకాష్ : ఒకే ఊపిరి – రెండు హృదయాలుగా

రాము : అల్లుకున్న అనుబంధం – అదే అదే మన బంధం !

ప్రకాష్ : ఉన్నమనసు ఒకటైతే పెళ్ళైతే ఎవరికిస్తావు

రాము : సగమే నా శ్రీమతికి మరోసగం నీకిస్తాను

ప్రకాష్ : మరణమే నన్నురమ్మంటే మరి నీవేమని అంటావు

రాము : మరణమైన జీవనమైన చెరిసగమేనంటాను

రాము : మరోజన్మ మనకుంటే ఏ వరం కోరుకుంటావు

ప్రకాష్ : ఒకే తల్లి కడుపుపంటగా ఉదయించాలంటాను

రాము : అన్నదమ్ములుగ జన్మిస్తే అది చాలదు చాలదు అంటాను

ప్రకాష్ : కవలలుగా జన్మించే జన్మకావాలి కావాలంటాను

పాట 2 — రచన ; సి. నారాయణరెడ్డి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, విజయలక్ష్మిశర్మ

అతను : ఈ ఇంట ఉన్నాడు రామన్న – ఏ ఇంట వేచిందో సీతమ్మ
చెప్పవే నీవైనా చిలకమ్మా ఈ–చిక్కు–వీడే దెప్పుదే చిట్టెమ్మా !

ఆమె : పట్టింట వున్నాడు రామన్నా – వంటింట వేచింది సీతమ్మ
చెప్పేది ఏముంది చిన్నయ్యా – ఆ
చిక్కులోనే సుఖముంది లేవయ్యా–చిన్నయ్యా ॥ఈ ఇంట॥

అతను : శివుని విల్లు ఫెళ్ళున విరిచి – సీతను అలరించే ఆ రాముడు

ఆమె : కంటి నలక అల్లన ఊది – కలికిని బులిపించె ఈ రాముడు

అతను : నిండు కొలువులలో మనువులు కుదిరెను ఆనాడు

ఆమె : వంటశాలలో మనసులు పలికెను ఈనాడు

అతను : వేచియున్నది విరుల పానుపు - వేయి మల్లెలు కన్నులుగా
ఆమె : పరచుకున్నది మొదటిరాతిరి - పడకగదిలో వెన్నెలగా
ఇద్దరు : ఇందాకా వివరించింది వెండితెరపై చూసింది
ఆ పైన ఏమి జరుగునో అదే మాకు తెలియంది ....!

పాట 3

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

మల్లెలు పూచే చల్లని వేళ - అల్లరి ఊహలు చెలరేగే
అల్లన మధువని ఝల్లన వలపే
పిల్లన గ్రోవిగ మ్రోగే....రాధికా .. రాధికా ....!
ఎన్నెన్ని ఆశలు ఎదలోన ముడిచీ - ఇన్నాళ్ళు ఆరాధ వేచింది
తన మాధవుని చేయి తాకిన ఆరేయి
తనువెల్ల యమునా తరంగమై పొంగింది ? ॥మల్లెలు॥
హృదయాల అలజడి నయనాలు తెలుపగ
అధరాలు పొందెను గిలిగింతలు
కరములు కలిసే సుమ - శరములు కురిసీ
మరులు తొందరించే సిగ - విరులు పరవశించే
తెరలుగా దొంతరలుగా స్పందించు పోవు - ఆ రాసకేళిలో
ప్రతి అణువు బృందా నికుంజమై పలికింది....! ॥మల్లెలు॥

పాట 4

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రమణ్యం, కుమారి ఎస్.పి. శైలజ

ఆమె : ఏదో - ఏదో - ఎంతో చెప్పాలనీ !
అతను : మనసంతా విప్పాలనీ !
ఆమె : అంతే .... అంతే .... అంతే !
అతను : చూసి బాణాలుదూసి ప్రాణాలు తీసీ-ముసిముసినవ్వు విసిరేయకు
ఆమె : ఊగి మబ్బల్లే మూగి మెరుపల్లే సాగి - నాగుండెల్లో ముసురేయకు

అతను : ఓలోలె....ఓలోలె. ఓలోలె....ఓలోలోలే....

ఆమె : అంతే....అంతే....అంతే....। ॥ఏదో॥

ఆమె : కోరి ఊహల్లోదూరి కళ్ళల్లోచేరి – నా మనసింక ఊరించకు

అతను : వలచీ ఈవేళ పిలిచీ దూరాన నిలిచీ – నను మరికాస్త ఉడికించకు

ఆమె : ఓలోలె .... ఓలోలె .... ఓలోలె .... ఓలోలోలె ....

అతను : అంతే .... అంతే .... అంతే ....। ॥ఏదో॥

పాట 5

రచన : జంధ్యాల

పాడినవారు : రమేష్‌నాయుడు

ఓ రామయ్యా – రామయ్యా

నీ తమ్ముడు మూర్ఛపోతే నువు మరణిస్తానన్నావు
నా తమ్ముడు మరణిస్తూవుంటే నేనెలా బ్రతికివుంటాను
ఎలా బ్రతికి వుంటాను ?

ఓ రామయ్యా – శ్రీరామయ్యా
ఓ రామయ్యా – శ్రీరామయ్యా

వెలుగుని పంచే సూర్యుడే నా తమ్ముడు
ఆ వెలుగుతొకి మెరిసే చంద్రుడే ఈ దీనుడు

ఈ దీనుడి మొరవినవయ్యా – ఓ రామయ్యా
ఓ రామయ్యా – ఓ రామయ్యా !

సూర్యుని మింగే రాహువుని ఈ చంద్రుని వైపు మలుపు
చిరకాలం నా తమ్ముడ్ని చిరంజీవిగా నిలుపు

ఓ రామయ్యా – శ్రీరామయ్యా
రామయ్యా – శ్రీరామయ్యా


మా కొత్త చిత్రం!
అంతులేని వింతకథ
నిర్మాత: కె. రాఘవ
దర్శకత్వం: మోహన్ దాస్